# ప్రేమా — పిచ్చి! పెళ్ళి!



రచన: శ్రీ తమ్మిశెట్టి రామారావు

రవికి పిచ్చిపట్టిందా?

"అవును!"

టేబులుపై పడేసిన టెలిగ్రాం గాలికి తలూపుతున్నట్లు రెండుసార్లు రెపరెపలాడింది. కళ్ళముందు టెలిగ్రాం కనిపిస్తున్నా ఎందుకో నా మనసు నమ్మలేకపోతోంది.

ఫాన్ గిర్రున తిరుగుతోంది. అలాగే నా బుర్రకూడా!

రవికి పిచ్చిపట్టిందా? ఏమిటి? ఎందుకు? ఎలా?

ఆఫీసుకి శెలవుపెట్టి వచ్చానేగాని, టెలిగ్రాం చూసిన దగ్గరనుంచి వేధించుకు తింటున్న ప్రశ్నలే ఇవి!

ఇంట్లో నా భార్య సరళ లేదు. పురిటికని పుట్టింటికి మొన్ననే దిగబెట్టి వచ్చాను. మొదట టెలిగ్రాం చూడకుండా గాబరాపడ్డాను. తీరా చూస్తే విషయం ఇది.

ఎందుకో రవి నా మనసులో మెదిలాడు. హిప్పీ క్రాపింగ్, కళ్ళకి పెద్దసైజు గాగుల్సు, బెల్ షర్టు, బెల్ పేంటు, కాలికి ఎత్తయిన జోళ్ళు, ఎదుటి వాళ్ళను ఆకర్షించే చూపు, కవ్వించే నవ్వు.

నాలాగే పెళ్ళిచేసుకుని సుఖంగా వుండవలసినవాడు. మాటాడితే పెళ్ళి విషయంలో ఆదర్శాలని, ఆశయాలని వుపోద్ఘాతం దంచేస్తాడు.

చెప్తాడేగాని, నచ్చిన అమ్మాయికి ముచ్చటగా మూడుముళ్ళు వేయడానికి ముందుకురాడు.

* * *

రవితో నా స్నేహం ఇంటర్‌తో ప్రారంభమైంది! రవి తల్లి చాలా మంచిది. మా ఇద్దరినీ స్వంత బిడ్డల్లా చూసుకునేది. ఆ రెండేళ్ళు నా చదువు రవి ఇంటిలోనే సాగింది. రవి తల్లి వేళకి కొడుకుతోపాటు నాకూ కాఫీ వగైరా ఇచ్చేది. నా సాహచర్యంవల్ల కొడుకు బుద్ధిమంతుడవుతున్నాడని తండ్రి చూసీ చూడనట్లు వుండేవాడు.

ఇంటర్ పాసైం తర్వాత కొన్ని అవాంతరాలవల్ల నాలాగే రవి ఫర్దర్ చదవలేకపోయాడు. రవి తెలుగు టైపు పాసై తాలూకాఫీసులో టైపిస్టుగా చేస్తున్నాడు. నాకు జిల్లాపరిషత్తులో క్లర్కు పోస్టు దొరికింది.

రవిది సున్నితమైన మనస్తత్వం అనుకోవాలి. ఆ విషయం ఆర్నెళ్ళ క్రితం వాళ్ళ అమ్మ చనిపోయినప్పుడే తెలిసింది. తల్లిని గురించి మెంటల్‌గా వర్రీ అయ్యాడు! మనసు పాడుచేసుకున్నాడు! అయితే అది అతనిలో క్రమేపి వచ్చి క్రమేపి తగ్గిన మార్పు.

మరి ఇప్పుడు పిచ్చేమిటి? రవికి అప్పుడప్పుడూ ఫిట్సు వస్తుందేవని వినికిడి. మరి పిచ్చికాదుగా, అందుకే వెంటనే బయలుదేరాను.

* * *

బస్సు దిగాను. నాకా వూరు కొత్తది. రవి ఎక్కడున్నదీ వాకబు చేద్దామనుకున్నాను.

"చూడండి మిస్టర్! మీకు తాలూకాఫీసులో పన్జేస్తున్న రవిని తెలుసా?" అడిగాను.

"రండి! మీ కోసమే చూస్తున్నాను" అన్నాడతడు.

"నా కోసమే చూస్తున్నారా? మీ పేరు? ఏం చేస్తుంటారు?"

ఆరోగ్య సౌభాగ్యములకు మహిళలు
ఆధారపడునవి
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో

లోధ్ర

★

గర్భపోషణకు, సుఖ ప్రసవమునకు

గర్భ రక్షక

★

వేవిళ్ళకు, మలబద్ధకమునకు

మాదీఫలరసాయనం

★

ప్రసవానంతర బలమునకు, క్షీరవృద్ధికి

సౌభాగ్యశొంఠి

★

కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్,
మద్రాసు-600 014.

ఏజెంట్లు :—
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజెన్సీస్)
విజయవాడ.

"అవును! రవీ, నేనూ తాలూకాఫీసులోనే చేస్తున్నాం. నేను ఇంగ్లీషు టైపిస్టుని. రవితో స్నేహం కలిసాక వాళ్ళింటికి వెళ్తూ వుండేవాణ్ణి. మీ ఫోటో కూడా అక్కడే చూశాను. అందుకే మిమ్మల్ని పోల్చుకోగలిగాను. రవి అప్పుడప్పుడూ మీ గురించి చెప్తుండేవాడు"

"ఐసీ! ఇప్పుడు రవి ఎలావుంది!"

"నిన్నటికంటే ఇవాళ పిచ్చి ఎక్కువైందండి! అందుకే వాళ్ళ నాన్నగారికి, ఏమీ పాలుపోక మీకు టెలిగ్రాం ఇవ్వమన్నారు. నిన్న ఆయనకి, ఈ వేళ మీకూ టెలిగ్రాం ఇవ్వడం తప్ప నేను చేసేదేముంది! రవి కేకలు పెడుతుంటే డాక్టర్ని తీసుకొచ్చాను. మత్తు ఇంజక్షన్లు ఇస్తూ 'పరవాలేదు. రెండ్రోజుల్లో సర్దుకుంటుంది' అంటున్నాడు."

ఇద్దరం రిక్షాలో ఇంటికొచ్చాం. రిక్షాకి డబ్బులు నేను ఇస్తున్నా, అతడు వారించి తానే ఇచ్చేశాడు.

ఇద్దరం కటకటాలున్న ఇంటిలోకి నడిచాం. ఎదురుగా రవి తండ్రి కనపడి ఆదుర్దాగా పలకరించాడు. రవి బెడ్ దగ్గరికి నడిచాను.

రవి నిద్ర మేల్కొన్నాడు. వాడిలా అప్పుడే అంటున్నాడు "చంపేస్తున్నారు ... నా రోజాని కొట్టేస్తున్నారు...నా రోజాని వదలండి, నా రోజాని కొట్టకండి..."

తలా-తోకాలేని ఈ పిచ్చి ప్రేలాపన ఏమిటో నాకు అంతుచిక్కలేదు.

ఏమిటండీ! రోజా...అంటున్నాడు...కొట్టొద్దంటున్నాడు. ఏం జరిగింది?" రవి తండ్రిని ప్రశ్నించాను.

"అంతా మోసం బాబు! నా రవిని పాడుచేసేశారు! వాడి జీవితం నాశనం చేసేశారు. లేనిపోని సంబంధాలు అంటగట్టి వాడ్ని కొట్టి మనసు వికలం చేసేశారు! వాడ్ని భయపెట్టేశారు. పోలీసు కంప్లయింటు ఇస్తేనే గాని వదర్దు" ఆయన కాలుకాలిన పిల్లిలా చిందులు వేస్తూ అన్నారు.

రవిని శాంతిపర్చి ఇంటి ఆయన వచ్చి అన్నాడు.

"చూడండి! రమణగారు ఆయన తొందరపడ్డట్టు మనం తొందరపడితే మనకే ముప్పు. ఇదంతా చాలా గందరగోళమైన విషయం. మీకు ఇక్కడ జరిగిన విషయాలు తెలీవు. మీకు చెప్తాను అవతల గదంతాలోకి

నడవండి" అంటూ ఆ వ్యక్తి నడిచాడు. నేను అనుసరించాను. ఆ ప్రక్కనే అతడున్న రూంలోకి తీసుకెళ్ళాడు. నాతోపాటే అమర్ వచ్చాడు.

ఆయన రూం చాలా నీట్ గా వుంది. రెండు కుర్చీలు చూపించాడు. కూర్చుంటూ "ఇప్పుడు చెప్పండి" అన్నాను. ఆయన చెప్పిన విషయాలు ఇవి.

రవి మొదట అద్దెకుంటున్న ఇంటివాళ్ళ అమ్మాయి ఒకతె పెళ్ళికి ఎదిగి వుందట. తండ్రి లేడట. తల్లి చాలా తెలివైందట. నల్గురాడపిల్లలకు మంచి సంబంధాలే, సాధ్యమైనంత తక్కువ కట్నాలతో పెళ్ళిళ్ళు చేసిందట. భర్త మిగిల్చిపోయిన డబ్బుని వడ్డీలకు తిప్పుతోందట. ఇంటర్ పాసైన కొడుకు రవీంద్ర నావెల్ బేస్‌లో అప్రంటీస్‌గా చేస్తున్నాడట. రవీంద్ర తర్వాత పిల్లే రోజా అట.

రోజా రవీ ప్రేమించుకున్నారట. ఆ ప్రేమ చాలా దూరంవరకూ వచ్చేసిందట. ఈ విషయం రోజా ఇంట్లో వాళ్ళకు తెల్సింతర్వాత రవిని ఇల్లు ఖాళీచేసి వెళ్ళిపొమన్నారట. రవికి గత్యంతరం లేకపోయాడు.

ఇల్లు మారినా రవి-రోజాల ప్రణయం సాగుతూనే వచ్చిందట. రోజాని ఇంటిలో వాళ్ళు నానా మాటలు అంటున్నారట. మొన్న శెలవల్లో వచ్చిన రవీంద్రకీ విషయం తెల్సిపోయిందట. ఇకపై ఇటువంటి వేషాలు వేస్తే ఇంటిలో స్థానం వుండదని చెప్పాడట. రవీంద్ర మాటలు విన్న తర్వాత రవినే నమ్ముకున్న రోజా, తిన్నగా రవి దగ్గరకి వచ్చేసిందట. అది విని రోజాను వాళ్ళ బంధువులు చావగొట్టారట. అది రవి కళ్ళారా చూశాడట.

"రోజాను ఎంత కొట్టినా తిట్టినా రవితోనే రాజ్యం అంటుంది. రవినే రిజిస్టరు మారేజి చేసుకుంటుందట. గొప్ప చిక్కొచ్చి పడింది" అతడు చెప్పాడు.

సరి రోజా ఘటికురాల్లాగే వుందే! "అయినా ఎంత మందిని మనం చూడ్డంలేదూ! టీనేజ్ అమ్మాయిలంతా అంతే! ముందు వెనుకలు ఆలోచించుకోకుండా ప్రేమలు పెంచేసుకుంటారు. ఇంకా వీలైతే కాలు జారుతారు. ఆ తర్వాత నా మాట ఏమంటావు అంటారు," అమర్ విమర్శించాడు.

"ఆ పిల్ల జీవితం నాశనం కాకుండా వుండాలంటే వాళ్ళిద్దరికీ పెళ్ళి చేసెయ్యాలి" అన్నాడాయన.

"అని మనం అనుకుంటే సరిపోతుందంటారా?" అన్నాను.

"కాదనుకోండి" నాన్చాడతడు.

"ఇంతకీ రోజాకున్న ధైర్యం రవికి లేకపోయింది. అవతల వాళ్ళకి సమాధానం చెప్పివుంటే రోజా దెబ్బలు తినకపోనేమో?" సందేహాన్ని వెలిబుచ్చాను.

"ప్రేమలేఖలు వ్రాసుకొనేటప్పుడున్న ధైర్యం పెళ్ళి మాట ఎత్తేసరికి పత్తాలేకుండా పోతుంది. అందుకే వాళ్ళచేత రవి తన్నులు తిన్నాడు కూడా" అమర్ అన్నాడు.

"రవిని కూడా కొట్టారా?"

"కొట్టరటండీ! 'పిల్ల నిన్నువదలి రానంటుంది. దీన్ని ఆదరించే ధైర్యం నీకుందా?' అంటే... 'రోజా మీతో వచ్చేస్తానంటే నాకేమీ అభ్యంతరం లేదు తీసుకువెళ్ళిపొండి' అన్నాడు. అందుకే కొట్టారు. ఇలా ఎంత మంది పిల్లల జీవితాల్ని నాశనం చేస్తావూ నీవు అని" చెప్పాడాయన.

చక్కని అల్లిక - చల్లదనము!
ఇవే మా బనియన్ల ప్రత్యేకత !!




*
ఆర్. కె.
♦ బనియన్లు
♦ జెట్టీలు
వీటికి ప్రసిద్ధి చెందినది.
*

ఏజెంట్లు లేని ఊళ్ళో ఏజెంట్లు కావలెను.

: వివరములకు :

R. K. KNITTINGS
P. N. ROAD, TIRUPUR-638602

రవికి మళ్ళీ తెలివి వచ్చింది. అదే ప్రేలాపన మళ్ళీ! నేను రవి తండ్రి దగ్గరికి వచ్చాను.

"ఏమండీ! ఇక ఆలస్యంచేస్తే లాభంలేదు. జరిగే విషయం తర్వాత ఆలోచిద్దాం. ముందుగా వైజాగ్ మెంటల్ హాస్పిటల్లో అడ్మిట్ చేస్తే మంచిది. హాస్పిటల్‌లో నాకు తెలిసిన వ్యక్తి వున్నాడు" అన్నాను.

"వద్దు బాబు! అక్కడ చేర్పితే మరింత పిచ్చి పడ్తుంది. పైగా అక్కడి డాక్టర్లు పీడ్చి బాగా కొట్టేస్తారు వద్దు!" ఆయన అన్నారు.

"సరే మీ ఇష్టం! ఇక్కడుంటే రవికి క్షేమంకాదు. వెంటనే మీతో తీసుకువెళ్ళి మంచి డాక్టరుకి చూపించండి! ప్రస్తుతం అంతకంటే మంచి మార్గం లేదు" అన్నాను.

అంతలో డాక్టరు వచ్చాడు! మా మాటలు చెవిని బడ్డాయి.

"అవునండి! మీ సలహా మంచిదే! నేను ఈ రెండ్రోజులు నా శాయశక్తులా ప్రయత్నించాను. పేషంటుకి మెంటల్ షాక్ తగిలినట్టుంది! స్థలంమారితే మనిషిలో మార్పు రావచ్చు," అంటూ రవిని మరొకసారి పరీక్షించి వెళ్ళిపోయాడు ఫీజు పుచ్చుకుని.

రవికి పిచ్చి ఎక్కువైందని ఆ వీధిలో వాళ్ళకి ఇంకా ఎక్కువ తెల్సిపోయింది! రవికి ఏం జరుగుతుందో? ఏమో?

"శ్రీ బాలసుబ్రహ్మణ్యం"


IS. 325

పంపులు-మోటార్లు

BMF

శ్రేష్ఠమైన లోహాలతో పనితనంలో అనుభవంగల నిపుణలచే తయారుచేస్తున్నాము.

విశేషాంశాలు



- స్వల్ప విద్యుచ్ఛక్తితో అధికంగా మంచినీళ్ళు.
- ఎక్కువ కాలం మన్నికకు నమ్మకమైనది.
- నిశ్శబ్దంగా పరుగు.
- శ్రేష్ఠమైన తయారింపు.
- ఖర్చులో తక్కువ.

: తయారించువారు :

బాలసుబ్రహ్మణ్యా ఫౌండరి

పటేల్ రోడ్ (Phone No. 24313) కోయంబత్తూరు - 641 009.

ఆంధ్రప్రదేశ్ ఏజెంట్లు :—

అసోసియేటెడ్ ట్రేడర్స్ (డక్కన్) నెం. 867-2 రాష్ట్రపతి రోడ్,

సికింద్రాబాద్ (ఏ.పి.)

అని రోజా బంధువులు తేలుకుట్టిన దొంగల్లా కిమ్మనకుండా వూరుకున్నారు! రోజా మాత్రం కుమిలి కుమిలి ఏడుస్తోందట! రవి మిత్రుడు వివరాలు సేకరించుకొచ్చాడు. అతడు చేసిన వుపకారానికి ధన్యవాదాలు చెప్పుకుని రవిని తీసుకుని బయలుదేరాం!

*　　*　　*

ఆ నెల రోజుల్లో వాడ్ని రెండుసార్లు చూసొచ్చాను. ఇంకా పిచ్చి తగ్గినట్లులేదు! నన్ను చూసికూడా పోల్చుకోలేదు. పిచ్చి పిచ్చిగా తనలో తనే నవ్వుకుంటున్నాడు!

"నా రోజాను కొట్టకండి...నా రోజాను చంపకండి..." ఇవే మాటలు ఎన్నిసార్లు విన్నా?

వాడిప్రేమ పవిత్రమైందే అనుకున్నాను! ఆదర్శ ప్రేమికుడే అనుకున్నాను. ఎలాగైనా రోజాను కలుసుకుని తీసుకువస్తే వీడి పిచ్చి కుదురుతుందేమో? అందుకే రోజాను కలుసుకోడానికి బయలుదేరాను!

తీరావస్తే నాకు ఆశాభంగమే అయింది. రవి స్నేహితుడు ఒక వెడ్డింగ్ కార్డు తెచ్చి నాకు ఇచ్చాడు! రోజా పెళ్ళి నిర్ణయమైపోయింది! ఏదో చాలా దూరపు సంబంధమట! గత్యంతరంలేక గుండె బరువుతో వెనక్కి బయలుదేరాను.

ఈ విషయం విని రవి తండ్రి చీదరించుకున్నాడు!

"నా కొడుకుని రెచ్చగొట్టింది! అదైనా బాగుపడనీ" అని ముఖం పక్కకి తిప్పుకున్నారు.

రవి తెలివిలోకి వచ్చాడా! ఏమైనా ఇస్తే తాగుతున్నాడా" అన్నాను.

'ఏదో ఈ రెండ్రోజులనుంచి మనలోపడ్డాడు! అయినా ఆ రోజాను మరిచిపోలేదు! నువ్వయినా కాస్త వాడి మనసు విరిచే ప్రయత్నం చెయ్యిబాబూ!' అని వెళ్ళిపోయారు!

నేను రవి బెడ్ పక్కనే కూర్చున్నాను. నన్ను చూసి చిన్నగా నవ్వాడు! 'రోజా ఎలాగుందీ' అడిగాడు.

'రోజాకి పెళ్ళి అయిపోతోంది! వెడ్డింగ్స్ కూడా కొట్టించేశారు' అన్నాను మెల్లిగా.

'రోజా! అయ్యో...నా రోజా...నన్ను మోసం చేశావా? నిన్ను ప్రేమించినందుకు ఇదా నాకు శిక్ష...' రవి మళ్ళీ కేకలు పెట్టాడు!

మెల్లిగా ఓదార్చడం తప్ప నేనేమి చేయగలను!

*　　*　　*

ఆ రోజు ఆదివారం! అయినా మా శ్రీమతిని, పుట్టిన బిడ్డని చూడ్డానికి వెళ్ళలేకపోయాను. సిద్ధాంతిని అడిగితే ఏదో మంచి రోజు చెప్పాడు! ఆ రోజు చాలాదూరంలో వుంది!

రూంలో ఒక్కణ్ణే కూర్చుని ఆలోచిస్తున్నాను! స్వంత విషయాలకన్నా రవిని గూర్చిన ఆలోచన్లే ఎక్కువయ్యాయి!

అంతలో నా రూంముందు ఆటో ఆగిన శబ్దం! అనుకోకుండా రవి ఆటోలోంచి దిగుతూ కన్పించాడు! ప్రక్కని ఆ మెరుపుతీగ ఎవరు? రోజా కాదుగదా! నేను ఆశ్చర్యపోయాను.

నేను తేరుకునేసరికి రవి సూటుకేసు పట్టుకుని వచ్చాడు! ఆ వెనుక రోజా సిగ్గుపడుతూవచ్చి నిల్చుంది!

'ఏమిట్రా? తెల్లమొగం వేశావు! అంతా అయోమయంగా వుందికదు నీకు' రవి భుజం తడుతూ అన్నాడు.

'అబ్బే అది కాదురా!' అన్నాను.

'బ్రదర్! నీ నుంచి చిన్న సహాయం కావాలి! అటు ఇద్దరం అయినవాళ్ళని కాదని వచ్చేశాం! రోజా మాత్రం ఇష్టంలేని పెళ్ళి చేసుకుని కాపురం చేయగలదా? ఈ సాహసం రోజావల్లనే నాకు కల్గింది! రెండ్రోజులు నీ ఇంటిలో తలదాచుకోనీ మమ్మల్ని. ఆ తర్వాత ఏదైనా రూం చూసుకుని వెళ్ళిపోతాము. చెప్పడం మరిచాను! మొన్ననే మేమిద్దరం చట్టప్రకారం పెళ్ళిచేసుకున్నాం! ఈ విషయంలో అమర్ వాళ్ళూ తోడ్పడ్డారు! మా గురించి నీకేమీ బెంగలేదు!' రవి చెప్పాడు.

'రవీ! నిన్ను అభినందిస్తున్నాను! ఇక్కడ మీకు ఏ ఇబ్బంది వుండదు! ఇద్దరూ స్వేచ్ఛగా తిరగవచ్చు! మీకు రూం వగైరా సంగతి నేను చూసుకుంటాను' అన్నాను అంతకంటే ఏమనాలో నాకు తెలీక!

రోజా కృతజ్ఞతా పూర్వకంగా చూసింది! నా చూపులు ఆమెకి భరోసా ఇచ్చాయి!

